మంగపేట : కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్

కన్నాయిగూడెం : రాజన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట : పస్రాలో మాట్లాడుతున్న అజ్మీరా ధరమ్‌సింగ్

నాగజ్యోతిని గెలిపించాలి

- సీఎం కేసీఆర్‌కు బహుమతిగా అందించాలి
- ఊరూరా మిన్నంటిన బీఆర్ఎస్ ప్రచారం
- ఓటర్లకు మ్యానిఫెస్టోను వివరించిన శ్రేణులు
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన

ఏటూరునాగారం, నవంబర్ 11 : మండల కేంద్రంలోని 14 వ వార్డులో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్ర చారం చేపట్టారు. బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాల ని కోరుతూ వృద్ధులు, మహిళలు, వికలాంగులను కోరారు. కేసీ ఆర్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈసారి కూడా కేసీఆర్ సీఎం అవు తారని, కొత్తగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని నాయకులు తెలిపారు. నాగజ్యోతిని గెలిపించి జిల్లా అభివృద్ధికి సహకరించా లని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గడదాసు సునీ ల్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, అల్లి శ్రీనివాస్, కుమ్మరి చంద్రబాబు, సర్దార్ పాషా, సలీం, ఎగ్గడి కోటయ్య, అరీఫ్, నాగరాజు, ఖాజాపాషా, సారయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేశ్, పార్టీ ములు గు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేశ్ అన్నారు. మండల యువజన విభాగం ఆధ్వర్యంలో కొత్తమల్లూరు, రమ ణక్కపేటలో గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగెల సాంబులు, బ ట్టా సందీప్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచా రం చేపట్టారు. ఈ సందర్భంగా వారు స్థానిక నాయకులతో కలి సి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, సంక్షేమ పథకాలను ప్రజలకు వివ రించారు. ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రమణక్కపేటలో కాంగ్రెస్‌కు చెందిన గుండారపు రోహిత్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరగా, తోట రమేశ్ ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమాల్లో గుమ్మల వీరస్వామి, గుండేటి రాజుయా దవ్, కొమరం రామ్మూర్తి, మంచర్ల నరహరి, మంచాల నాగేం దర్, మునిగెల నరేశ్, గుండారపు రమేశ్, కొమరం చంటి, ము నిగెల మహేశ్, చింతలపల్లి సాంబశివ రావు, పొనగంటి శ్రీను, గుమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : బీఆర్ఎస్ ములు గు అభ్యర్థి బడే నాగ జ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా నాయకుడు, మాజీ మంత్రి చందూలాల్ తనయుడు అజ్మీరా ధరమ్‌సింగ్ అన్నారు. మండలంలోని పస్రా బీఆర్ఎస్ కార్యాలయంలో శని వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగజ్యోతి విజయాన్ని సవాల్‌గా తీసుకొని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా అందించా లన్నారు. ప్రచారం సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓట ర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా చూడాలని సూచిం చారు. సమావేశంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యుడు బూర సురేందర్, జిల్లా నాయకురాలు భూక్యా సుమలత, సామల సమ్మిరెడ్డి తదితరులున్నారు.

ఏటూరునాగారం : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

కన్నాయిగూడెం : బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుం దని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య అ న్నారు. శనివారం ఆయన మండలంలోని రాజన్నపేటలో ఇం టింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవ గాహన కల్పిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో చేసిన తప్పిదం వల్ల అధికార పార్టీ ఎమ్మెల్యేను కోల్పోయి నష్టపోయామన్నారు. ప్రస్తుతం బడే నాగజ్యోతి ఎన్నికల బరిలో ఉందని, ప్రజలు నిం డు మనస్సుతో దీవించాలని కోరారు. కార్యక్రమంలో కావేరి చిన్ని కృష్ణ, శ్రీనివాస్, ఆలం ప్రభాకర్, రాంబాబు, నర్సక్క, రాంబాబు, రాకీ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న ఏఎస్పీ, సీఐ, ఎస్సైలు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- గ్రామాల్లో పోలీసుల కవాతు

ఏటూరునాగారం, నవంబర్ 11 : ప్రజలు త మ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని ఏఎస్పీ సంకీర్త్, సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్ కోరారు. మండలంలోని చిన్నబోయినప ల్లి, రామన్నగూడెం గ్రామాల్లో శనివారం సీఆర్‌పీ ఎఫ్ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ప్రజలతో సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఇష్టం వచ్చిన వారికి ఓటు వేయాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్ప డినా, ప్రలోభపెట్టినా సీ విజిల్‌కు లేదా తమకు ఫి ర్యాదు చేయొచ్చన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- ములుగు డీఎస్పీ రవీందర్

తాడ్వాయి, నవంబర్ 11 : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ము లుగు డీఎస్పీ రవీందర్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎస్సై ఓం కార్‌యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మిలిటెంట్లు, సా నుభూతిపరులు, లొంగిపోయిన మావోయిస్టుల తో సమావేశం నిర్వహించగా, డీఎస్పీ హాజరై మా ట్లాడారు. అరాచక శక్తులతో చేతులు కలిపి సమ స్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. తమకు ఏమైనా సమస్యలుంటే పోలీసుల ను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించా రు. మావోలకు సహకరించొద్దని, ఎన్నికలు జరగ కుండా కుట్రలు చేస్తే తమకు సమాచారం అందిం చాలన్నారు. సంఘ విద్రోహ శక్తులు ఎన్నికలు జ రుగకుండా ఆపేందుకు చూస్తున్నాయని, వారి కుట్రలను తిప్పి కొట్టేలా మాజీలు సహకరించాల ని డీఎస్పీ కోరారు. ఆయన వెంట పస్రా సీఐ శంకర్ తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

సుందరయ్య కాలనీ వద్ద దెబ్బతిన్న జాతీయ రహదారి

జాతీయ రహదారిపై గుంతలు

పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు

వాజేడు, నవంబర్ 11 : మండలంలోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి (163)పై పలు చోట్ల గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. చీకుపల్లి, గుమ్మడిదొడ్డి, సుంద రయ్య కాలనీ, పాయబట్ల తదితర గ్రామాల్లో రహదారి దెబ్బతింది. నెలలు గడుస్తున్నా ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఛత్తీస్‌గఢ్ తోపాటు మండలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పడిన రహ దారికి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆదివాసీ పిల్లలు చదువులో రాణించాలి

ఏటూరునాగారం, నవంబర్ 11 : ఆదివాసీ పిల్లలు చదువులో రాణించాలని సికింద్రాబాద్ లయ న్స్ క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు పిలుపునిచ్చారు. లయన్ అజిత్ నాయర్ అధ్యక్షతన మండలంలో ని జీడివాగు సమీపంలో గల కొ మురం భీంనగర్‌లోని గొత్తికోయ గూడెంలో మూడేళ్లుగా క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలను శనివారం డైరెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగను పురస్కరించు కుని కొత్త దుస్తులు పంపిణీ చేశా రు. భీంనగర్ వాసులతో కలిసి సహపంక్తి భోజ నం చేసిన అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఆదివాసీ పిల్లలు విద్యావంతులై ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం ము గ్గురు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సా యం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు శైలజ, మోహన్, సురేఖ, శ్రీరామ్, భావన, హరబింద్ర సింగ్, మా రుతి ప్రసాద్, అమిత్ శర్మ, చంద్రశేఖర్, దుర్గా రావు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు దుస్తులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ డైరెక్టర్లు

అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం

వెంకటాపురం (నూగూరు), నవంబర్ 11 : మండల కేంద్రంలోని అయ్య ప్ప స్వామి ఆలయంలో స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురుస్వా మి రమేశ్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. మండల కేంద్రానికి చెం దిన బాచినేని ప్రవీణ్ కుమార్ ఆర్థిక చేయూతతో స్వాములకు నిత్యాన్నదా నాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు కొండూరి ప్రసాద్, తాటి వరదయ్య, చేరు రాంబాబు, సాదు లక్ష్మణ్, పూనెం సాయి, ముత్తినేని భాస్క ర్, కొండపర్తి శివకుమార్, చిట్టెం సాయి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులు